జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 5 | జనవరి | 2025 | పేజీలు : 6



# నిబంధనలకు నేనేమీ అతీతం కాదు..

ట్రాఫిక్ రూల్స్ పాటించి ముందుకెళ్లిన కలెక్టర్ పని ఒత్తిడిలోనూ పద్ధతి తప్పని జిల్లా బాస్.

వివరాలు ☞ 2లో





# శభాష్.. కలెక్టర్

## రామ క్షేత్రంలో రాజీలేని సేవలు

- పర్యాటక రంగం అభివృద్ధికి విశేష కృషి
- ఆదివాసీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- కలెక్టర్ చొరవతో మారిన భద్రాద్రి రూపురేఖలు



అడవినే నమ్ముకుని జీవనాన్ని సాగిస్తున్న ఆదివాసుల జీవితాలలో వెలుగులను నింపేదుకు ఆ యువ ఐఏఎస్ అధికారి నడుం బిగించారు. జిల్లా కలెక్టర్ అంటే కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వడమే కాదు. అవసరమైతే అన్నీ తానే ముందుండి నడిపించడం కూడా అని చాటి చెబుతూ, మారుమూల ప్రాంతాల వైపు ప్రత్యేక దృష్టి సారించి పచ్చని పల్లెలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతున్నారు. జిల్లాలోని సహజ వనరులను ఉపయోగించుకొని అన్ని రంగాలలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు కష్టపడుతున్నారు. ఆయనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్. జిల్లా పరిపాలనలో తనదైన ముద్రను వేస్తూ, జిల్లా ప్రజలచే శభాష్ కలక్టర్ అనిపించుకుంటున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం.

■ భద్రాచలం, ప్రజాజ్యోతి





2 లో

# ముక్కోటికి.. ఏర్పాట్లు పూర్తి

- రివర్ ఫెస్టివల్ తో గిరిజన సంస్కృతికి పెద్దపీట
- ఉద్యోగులు విధుల్లో బాధ్యతగా పనిచేయాలి
- విలేకరుల సమావేశంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్



భద్రాచలం/జనవరి 8 (ప్రజాజ్యోతి)

భద్రాచలంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముక్కోటిలో భాగంగా తెప్పోత్సము ఉత్తర ద్వార దర్శనానికి ఆయా సెక్టార్ల అధికారులకు అప్పగించిన బాధ్యతలు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా పూర్తిచేశారన్నారు. ముక్కోటి పర్వదినానికి భక్తులు వేలాదిగా భద్రాచలం తరలిరానుండటంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని విభాగాల అధికారులతో ఏరాట్లను పూర్తిచేశామని, ఆయా సెక్టార్ లో నియమించిన ఉద్యోగులు అక్కడే బాధ్యతగా పనిచేసేలా విధులను అప్పగించామని తెలిపారు. ఉద్యోగులు

మిగతా 2 లో..

# మిర్చి చెట్లను విరగ్గొట్టిన దుండగులు..

చేతికి వచ్చిన పంటనష్టం కావడంతో రైతు ఆవేదన

2లో






- దరఖాస్తులు లేకుండానే కేటాయింపులా
- ముందస్తు ప్రణాళిక లోపం... వ్యాపారులకు శాపమా?
- ప్రాధాన్యత కల్పించాలంటూ స్థల నిర్వాసితుల ఆగ్రహం
- తమకు అన్యాయం చేస్తే ఊరుకోమని తేల్చి చెప్పిన వైనం
- ఏకపక్షంగా వ్యవహరించవద్దని సూచనలు?
- 11కు వాయిదా పడిన గదుల కేటాయింపు ప్రక్రియ



# గదుల కేటాయింపు.. కత్తి మీద సామేనా?

ఇల్లందు/జనవరి 8, (ప్రజాజ్యోతి):

ఇల్లందు మున్సిపాలిటీ ఎంతో ప్రతిష్టాత్మకంగా రూ. 8 కోట్లతో నిర్మించిన మోడల్ మార్కెట్ ఎన్నో ఒడిదుడుకులను అదిగమించి ఎట్టకేలకు పూర్తి అయ్యింది. ఇంతవరకు బాగానే ఉన్నా నిర్మించిన

మిగతా 2 లో..

# శభాష్ కలెక్టర్






**భద్రాచలం, జనవరి 8 (ప్రజా జ్యోతి):**
అడవినే నమ్ముకుని జీవనాన్ని సాగిస్తున్న ఆదివాసుల జీవితాలలో వెలుగులను నింపేదుకు ఆ యువ ఐఏఎస్ అధికారి నడుం బిగించారు. జిల్లా కలెక్టర్ అంటే కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వడమే కాదు. అవసరమైతే అన్నీ తానే ముందుండి నడిపించడం కూడా అని చాటి చెబుతూ, మారుమూల ప్రాంతాల వైపు ప్రత్యేక దృష్టి సారించి పచ్చని పల్లెలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతున్నారు. జిల్లాలోని సహజ వనరులను ఉపయోగించుకొని అన్ని రంగాలలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు అహర్నిశలు కష్టపడుతున్నారు. ఆయనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్. జిల్లా పరిపాలనలో తనదైన ముద్రను వేస్తూ, జిల్లా ప్రజలచే శభాష్ కలక్టర్ అనిపించుకుంటున్నారు. ముఖ్యంగా దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాద్రి దివ్య క్షేత్రానికి పర్యాటకులను అమితంగా ఆకట్టుకోవాలని లక్ష్యంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, పర్యాటక రంగాన్ని అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు.

**రామ క్షేత్రంలో రాజీలేని సేవలు**

రాముడు నడయాడిన పుణ్యభూమి భద్రాచలం. ఈ పట్టణంలో కొలువైన సీతారాములను దర్శించుకునేందుకు దేశ నలుమూలల నుంచి నిత్యం రామభక్తులు వస్తుంటారు. ఈ నేపథ్యంలోజూన్ 16 2023న జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన జితేష్ వి పాటిల్ భద్రాచలంపై ప్రత్యేక దృష్టి సాధించారు. స్థానిక ఐటీడీఏ పీవో, వివిధ శాఖ ఉన్నత అధికారులతో సమన్వయం చేస్తూ క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యాటకులను ఆకట్లుకునే ప్రదేశాలను గుర్తించారు. అంతేకాకుండా పర్యాటకులను ఆకట్టుకునేందుకు భద్రాచలంలో ఎటువంటి ఏర్పాట్లు అవసరమో సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ గోదావరి
నదీ తీరాన పర్యాటక ప్రాంతాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాంతంలో భద్రాద్రి కి వచ్చే పర్యాటకులు సేద తీరేందుకు వెదురు బొంగులు, తడికెలు, ఇతర కలపతో విడిదిలు (క్యాంపింగ్ లివింగ్ రూమ్స్) ఏర్పాటు చేయడం విశేషం. భోజనశాల సైతం వెదురు తడికెలు, చెక్క బద్దలతో నిర్మించారు. పూర్తిగా గ్రామీణ వాతావరణం ఉట్టిపడుతూ. ప్రాచీన నాగరిక సమాజం గుర్తుకు వచ్చేలా ఏర్పాటు చేశారు. చివరకు విద్యుత్ దీపాల ఏర్పాటులో సైతం సోలార్ విద్యుత్ వినియోగిస్తుండటం గమనించ దగ్గ విషయం ఆధునిక పోకడలకు వెళ్ల కుండా ఏజెన్సీలోని గ్రామాల్లో సాధారణ ప్రజలు ఏ విధంగా నివసిస్తారో అదే రీతిలో ఏర్పాట్లు చేశారు. ఈ పర్యాటక ప్రాంతం ముక్కోటి నాటి నుంచి భద్రాద్రిలో అందుబాటులోకి రానుంది

**ఆదివాసీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**


పచ్చని పల్లెలలో కల్మషం లేని జీవితాన్ని సాగించే ఆదివాసులు ఆర్థికంగా అంతంత మాత్రమే ఉంటారు. వీరిని ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక ప్రణాళికలను రచిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఆదివాసులు ఎక్కువగా ఉండే పలు మండలాలలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారుక ఇందులో భాగంగా భద్రాద్రి పట్టణంలో సైతం ఐటిడిఏ కేంద్రంగా ఇప్పటికే ఆదివాసులు పలు ఆదివాసి ఉత్పత్తులను అమ్మకాలు నిర్వహిస్తుండగా, ప్రస్తుతం గిరిజన మ్యూజియంలో పలు ప్రత్యేక కట్టడాలను నిర్మించారు. ఈ నేపథ్యంలో
గ్రామీణ వాతావరణంలో గిరిజన పల్లె జీవనాన్ని ప్రతిబింబించేలా ఏర్పాట్లు, ఏజెన్సీలో గిరిజన సంప్రదాయ వంటకాలు, బోటింగ్, బాణాలు, విల్లంబులు, చిన్నారులకు ఫన్ గేమ్స్.. ఇలాంటి ఆహ్లాదకర వాతావరణానికి వేదికగా నిలవబ-స్తోంది భద్రాచలం ఐటీడీఏలోని గిరిజన మ్యూజియం ప్రాంగణం. పట్టణ ప్రాంతాల్లో వృత్తి, ఉద్యోగ రీత్యా ఒత్తిడికి గురవుతున్న వారు సేద తీరేందుకు ఏజెన్సీలోని గ్రామీ వాతావరణాన్ని పూర్తిగా వారి ముందు ఉంచేలా పరిసరాలను తీర్చిదిద్దుతున్నారు. అంతేకాదు గిరిజన సంప్రదాయ నృత్యాలు, పాటలు, అటవీ, ఉత్పత్తులు, అల్లికలు, వివిధ రకాల సమాహారంతో పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి జిల్లా పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టించేందుకు విశేష కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో ఐటీడీఏ పీవో బి రాహుల్ తో కలిసి పూర్తిగా ఏజెన్సీ ప్రకృతి సహజ సిద్ధంగా ఉండేలా తీర్చిదిద్ది పర్యాటకులను ఆకర్షించనున్నారు. ఫాస్ట్ ఫుడ్, సీటీ కల్చర్ కు అలవాటుపడ్డ వారికి నోరూరించే రుచి కరమైన సంప్రదాయ గిరిజన వంటకాలను సిద్ధం చేయనున్నారు.. రాగి, జొన్నజావ, రాగి, జొన్న లడ్డూలు, నువ్వుల లడ్డూ, రాగి, జొన్న బిస్కెట్లు, రాగి, జొన్న సంకటి, గటక అన్నం, కరకొమ్ములతో కూర(క్యాబేజీ తరహాలో) పచ్చకూర, బొద్దుకూర, చెంచలకూరలను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. నాటుకోడి పులుసు, ఎండుచేపల పులుసు, రొయ్యల పులుసు, ఎండుచేపల కారం, బొంగు చికెన్లతో పాటు మాంసాహార వంటకాలను పర్యాటకులకు రుచి చూపనున్నారు. జొన్న పేలాలు, బొబ్బర గుగ్గిళ్లు, జొన్న గుగ్గి ళ్లు, సీజనల్ పండ్లు తునికి పండ్లు పాల పండ్లు, పరిక పండ్లు, నక్కెర పండ్లు, చీమ చింతకాయను అందుబాటులోకి తేనున్నారు. ఈ చర్యల వల్ల ఆదివాసులకు ఉపాధి లభించడంతో పాటు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు అవకాశం ఏర్పడింది.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ...



**దమ్మపేట/జనవరి08, (ప్రజాజ్యోతి):**
మండల పరిధిలోని జమేదార్ బంజర్ పంచాయితీ గోపాలపురం నివాసి అయిన పాశం ముత్తమ్మ అనే లబ్ధిదారురాలికి మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు లబ్ధిదారురాలికి మంజూరు అయిన 60వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశామని అన్నారు. ఈ సందర్భంగా పాశం ముత్తమ్మ తన చికిత్స నిమిత్తం అవసరమైన పైకాన్ని ప్రభుత్వం తరపున మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంజా సూరిబాబు, నాయకులు తంగెళ్ళ విశ్వనాథం, రాచూరి వెంకట్రావు, పాశం రాంబాబు, సిద్దిన వెంకటేష్, వనమా రంగ,జక్క వెంకటేష్ పాల్గొన్నారు.

# ఓణిల అలంకరణ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి



**ములకలపల్లి, జనవరి 08, ప్రజా జ్యోతి:**
మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో బుధవారం జరిగిన పొడియం శేఖర్-సునీత దంపతుల కుమార్తె పూజిత ఓణిల అలంకరణ వేడుకలో బూర్గంపాడు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ మాజీ ట్రైకార్ ఛైర్మన్ తాటి వెంకటేశ్వర్లు హాజరై, చిన్నారిని ఆశీర్వదించి, నూతన వస్త్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వాడే శేషగిరి, మడకం శ్రీను, తాటి రవి, దేవేంద్ర, తదితరులు ఉన్నారు.

# ముక్కోటికి.. ఏర్పాట్లు పూర్తి

సైతం తమకు కేటాయించిన ముక్కోటి పనులను సమర్ధవంతంగా నిర్వహించేలా ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. వీఐపీ, వీవీఐపీలతో పాటు సామాన్య భక్తులకు దర్శనభాగ్యం కలిగేలా అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ ఏడాది ప్రత్యేకంగా గోదావరి నదీతీరాన రివర్ ఫెస్టివల్ ను నిర్వహిస్తున్నామని, ఈ రివర్ ఫెస్టివల్ గిరిజన సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని, రామయ్య దర్శనానికి వచ్చిన భక్తులు, పర్యాటకులు రివర్ ఫెస్టివల్ లో పాల్గొని గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలను తెలుసుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు . అనంతరం మిథిలా స్టేడియం వద్ద వైకుంఠ ద్వారదర్శనం పనులను పరిశీలించిన కలెక్టర్ అక్కడున్న ఉద్యోగులతో మాట్లాడారు. పలు విభాగాల్లో ఉద్యోగులు ఎవరికి కేటాయించిన విధుల్లో వారు బాధ్యతగా ఉంటూ ముక్కోటి ఏర్పాట్లలో అసౌకర్యాలు కలగకుండా భక్తులకు ఇబ్బందులు లేకుండా పనులు సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి చెట్లను విరగ్గొట్టిన దుండగులు..

జూలూరుపాడు/జనవరి 8, (ప్రజా జ్యోతి) : జూలూరుపాడు మండల పరిధిలోని దండు మిట్ట తండాకు చెందిన ధర్మసోత్ రమేష్ తన గ్రామ సమీపంలో (1.20 )కుంటల భూమిని కౌలుకు తీసుకుని మిర్చి తోటను వేసుకున్నాడు. అయితే ఈ సంవత్సరం మిరప పంటకు కొంత అనుకూలం కావడంతో మొక్కలు ఏపుగా పెరిగి కాయలు బాగా కాయడంతో రైతులు ఆనందంలో ఉన్నారు. గతంలో తెగుళ్ళకు గురయ్యి ఇబ్బందులు పడ్డ రైతులు ఈ సంవత్సరం కాస్త ఊరట చెందారు. ఈ క్రమంలో మరి కొన్ని రోజుల్లో పంట చేతికి వస్తుందని ఆనందంలో ఉన్న రైతుకు అటుగా వెళుతున్న ఓ వ్యక్తి ఇచ్చిన సమాచారంతో పొలం వద్దకు వెళ్లి చూడగా సుమారు రెండు కుంటల భూమి లో ఉన్న కాసిన మిర్చి చెట్లను విరగ్గొట్టి కుప్పల్లా వేయడాన్ని గుర్తించి కన్నీటి పర్యంతమయ్యాడు. తనకు ఎవరూ శత్రువులు లేరని ఎందుకు ఈ విధంగా మిర్చి తోటకు నష్టం కలిగించారొ అర్థం కావడం లేదని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చి పంట చేతికి వస్తుందనే సమయంలో ఇలా నష్టం చేయడం బాధగా ఉందని ఈ విషయమై ఫిర్యాది ఇస్తానని రైతు చెప్పాడు.

# గదుల కేటాయింపు కత్తిమీద సామేనా?

(మొదటి పేజీ తరువాయి)

మోడల్ మార్కెట్ లో గదుల కేటాయింపు ప్రక్రియ మాత్రం మున్సిపాలిటీకి కత్తి మీద సాములా మారిందనే చెప్పొచ్చు. మొదట తమకు ప్రాధాన్యత ఇవ్వాలని కొందరు.. లేదు.. లేదు తమకే ప్రాధాన్యత ఇవ్వాలని మరికొందరు వ్యాపారులు తేల్చి చెప్పడంతో ఏమి చేయాలో తెలియని సంకట స్థితిలోకి మున్సిపల్ అధికారులు, పాలకవర్గ సభ్యులు వెళ్ళారనేది స్పష్టమవుతుంది. మరి ముఖ్యంగా ఇప్పటివరకు మోడల్ మార్కెట్ గదుల కేటాయింపు కోసం ఎవరిని దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ అధికారులు ఏ వ్యాపారికి సమాచారం ఇవ్వలేదని, అలాంటిది సమావేశం అయినా కొంత సమయానికి ఎలా దరఖాస్తులు ఇవ్వాలని అడగడం ఏమిటని ప్రశ్నించారు. అంతేకాకుండా ఒక వ్యాపారికి ఒకటి కంటే ఎక్కువ షాపులను కేటాయిస్తే ఊరుకోమని తేల్చిచెప్పినట్లు సమాచారం. ఇలా మున్సిపాలిటి ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లనే వ్యాపారులకు శాపంగా మారిందని పలువురు వ్యాపారులు ఆరోపిస్తున్నారు. మోడల్ మార్కెట్ షాపుల కేటాయింపులో స్థల నిర్వాసితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాల్సిందేనని, తమకు అన్యాయం చేస్తే సహించేది లేదని స్థల నిర్వాసితులు తేల్చి చెప్పారు. దింతో ఓకనొక సందర్భంలో తీవ్ర ఘర్షణ జరిగే పరిస్థితి నెలకొనడంతో స్థల నిర్వాసితులు సైతం దరఖాస్తులు సమర్పించాలని మరోమారు ఈనెల 11న మరల షాపుల కేటాయింపు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలపడంతో శాంతించారు. ఒకనొక పరిస్థితుల్లో కూరగాయల వ్యాపారులకు, స్థల నిర్వాసితులకు తీవ్ర ఘర్షణ జరిగిందనే సమాచారం. ఏదిఏమైనా ఈ నెల 11న జరగనున్న మోడల్ మార్కెట్ గదుల కేటాయింపు ప్రక్రియ ఎలా జరుగుతుందో వేచి చూడాల్సిందే.



# నిబంధనలకు నేనేమీ అతీతం కాదు..

**భద్రాచలం ,జనవరి 8, (ప్రజాజ్యోతి ):**
అవును నేను జిల్లా పరిపాలన అధికారినే అయితేనేం ?....నేను ఒక పౌరుడినే.... అందరిలా నాకు ట్రాఫిక్ నిబంధనలు వర్తిస్తాయి.... అనేలా నడుచుకున్నారు జిల్లా బాస్... ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భద్రాచలంలో గతంలో కంటే విశేష ఏర్పాట్లు జరుగుతున్నాయి... అంతకుమించి ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి పరచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఊపిరి సలపని విధుల్లో ఉన్నారు. ఈ క్రమంలో ముక్కోటి ఏర్పాట్లు పరిశీలిస్తూనే కలెక్టర్ బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశం ముగించుకుని, అనంతరం ఐటీడీఏ కు వెళ్తున్న క్రమంలో అంబేద్కర్ సెంటర్ కు రాగానే ట్రాఫిక్ రెడ్ సిగ్నల్ పడింది. దీంతో జిల్లా పరిపాలన అధికారి కారు కూడా అక్కడే నిలిపివేశారు. ఎంత పని ఒత్తిడి ఉన్నప్పటికీ తాను పౌరుడినే అంటూ ట్రాఫిక్ రూల్స్ పాటించి, గ్రీన్ సిగ్నల్ పడే దాకా వేచి చూశారు. ఇది చూసిన ఆ ప్రాంత వాహనదారులంతా నిజంగా కలెక్టర్ హాట్సాఫ్ అంటూ ప్రశంసించుకోవడం కనిపించింది....

# శ్రీకృష్ణావతారంలో భద్రాద్రి రామయ్య

**భద్రాచలం/ జనవరి 8 (ప్రజాజ్యోతి ) :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ముక్కోటి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా 9వ రోజు బుధవారం శ్రీ సీతారామచంద్రస్వామివారు శ్రీ కృష్ణారామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత స్వామివారిని ఆలయంలో శ్రీ కృష్ణావతారంలో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి నిత్యకల్యాణ మండపానికి తీసుకువచ్చారు అక్కడ స్వామివారికి పూజా నిర్వహించిన అనంతరం వేదపండితులు స్వామివారికి వేద విన్నపాలను సమర్పించారు. ఆ తర్వాత మిథిలా స్టేడియానికి మేళతాళాలు, కోలాట నృత్యాలతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. అక్కడ మిథిలా స్టేడియం లోని స్వామివారికి ప్రత్యేక పూజల అనంతరం శ్రీకృష్ణావతారంలో ఉన్న స్వామివారిని భక్తులు దర్శించుకుని తరించారు. దేవకీ వసుదేవులకు అష్టమ సంతానంగా జన్మించి దుష్టులైన కంసుడు, నరకాసురుడు, శిషు తదితర రాక్షసులను వధించి ధర్మవర్తనులైన పాండవుల పక్షం వహించి కురుక్షేత్ర సంగ్రామంలో ఉపనిషత్తుల సారాంశమైన భగవద్గీతను అర్జునునికి బోధించి మానవ ఆదర్శాలు, ధర్మాన్ని స్థాపించిన శ్రీమనా పరిపూర్ణ అవతారం శ్రీకృష్ణావతారం. ఈ అవతారంలో ఉన్న స్వామివారిని దర్శిస్తే చంద్రగ్రహ బాధలున్న వారికి తొలగిపోయి శుభ ఫలితాలు పొందుతారని వేదపం డితులు చెబుతున్నారు.

**నేడు శ్రీకల్కి అవతారం...**

ముక్కోటి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా 10వ రోజు గురువారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారు శ్రీ కల్కివతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలలో మళ్లీ గెలిపించండి

## టిఎస్ యుటిఎఫ్ అభ్యర్థి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అభ్యర్థన

**భద్రాచలం టౌన్/ జనవరి 8(ప్రజాజ్యోతి ) :**

ఉమ్మడి నల్గొండ,వరంగల్ ఖమ్మం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో మళ్లీ గెలిపించాలని టీఎస్ యుటిఎఫ్ అభ్యర్థి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఉపాధ్యాయులను అభ్యర్థించారు. బుధవారం స్థానిక బాలికోన్నత పాఠశాల భద్రాచలం లో మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తోట మల్ల రమ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఉపాధ్యాయుల ఉద్దేశించి మాట్లాడుతూ మార్చి నెలలో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తిరిగి ఎమ్మెల్సీగా గెలిపించాలని గెలిచిన నాటి నుండి ఉపాధ్యాయ అధ్యాపకుల గొంతుకుగా నిరంతరం పనిచేయడం జరిగిందని, ప్రభుత్వ విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం విద్యాసంస్థల బలోపేతం కోసం శాసనమండలిలో శక్తి వంచన లేకుండా కృషి చేయడం జరిగిందని టీఎస్ యుటిఎఫ్, యు యస్ పి సి వేదిక ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ,ఉద్యోగ తదితర ప్రజాసంఘాలు చేపట్టిన పోరాటాలకు మద్దతుగా నిలిచాను అని అన్నారు. కేజీబీవీ యుఆర్ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ ఉద్యోగులకు వేసవి సెలవులతో సహా 12 నెలల జీతం వచ్చేలా చేయడంలో తెలంగాణ మొదటి పి ఆర్ సి ని కాంటాక్ట్ ,అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు వర్తింపజేయడంలో ,140 రోజుల ప్రసూతి సెలవులను సాధించడంలో కృషి చేశానని తెలిపారు. పాఠశాల విద్యా రంగంలో గత తొమ్మిది సంవత్సరాలుగా నిలిచిపోయిన ఉపాధ్యాయుల ప్రమోషన్స్ ఆరేళ్లుగా జరగని బదిలీలు జరగడానికి తన వంతు కృషి చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బండి నరసింహారావు, జిల్లా అధ్యక్షులు డి మురళీమోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్ మండల కోశాధికారి ఎస్ ఆశాలత కార్యదర్శులు పుష్పలత సైదులు సీనియర్ నాయకులు రాజ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# పిడియస్‌యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయండి

## రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ
## భద్రాచలం కేంద్రంగా గిరిజన యూనివర్సిటీ,మెడికల్, న్యాయ కళాశాలలను ఏర్పాటు చేయాలి

**భద్రాచలం టౌన్, జనవరి 8(ప్రజాజ్యోతి )**

భద్రాచలం పట్టణంలో ఫిబ్రవరి 4,5 తేదీల్లో జరిగే పి డి యస్ యూ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ను విద్యార్థులు జయప్రదం చేయాలని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పెద్దింటి రామకృష్ణ, నామాల ఆజాద్, పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ పిలుపునిచ్చారు. బుధవారం భద్రాచలం పట్టణంలో పి డి యస్ యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగల శివప్రశాంత్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ బత్తుల వెంకటేశ్వరరావు నడి ఆడిన నేల, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ అమరత్వం పొందిన గడ్డ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అసమాన త్యాగాలతో ముందుకెళుతూ అర్ధ శతాబ్దం పూర్తి చేసుకున్నదని, ఈ క్రమంలోనే ప్రగతి శీల విద్యార్థి ఉద్యమ నిర్మాత జార్జిరెడ్డి,పి డి యస్ యూ వ్యవస్థాపకులు జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, నాయకులు శ్రీపాద శ్రీహరి కోలాశంకర్,రంగవల్లి చేరాలు, రమణయ్య,సాంబయ్య రంగవల్లి లాంటి ఎంతోమంది విద్యార్థి వీరులు శాస్త్రీయ విద్య కోసం,సమ సమాజ స్థాపనకై,విద్యార్థుల హక్కులకై అసువులు రని వారి స్ఫూర్తితోనే నేటికీ విద్యార్థి ఉద్యమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. పాలకులు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను బట్టబయలు చేస్తూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికై అనునిత్యం పోరాడుతూ ప్రభుత్వ విద్య బలోపేతంకై పి డి ఎస్ యు సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే భవిష్యత్తు ఉద్యమాలను బలోపితం చేసేందుకు దిశా నిర్దేశాలను రూపొందించుకుంటూ ఉద్యమాలలో ముందుకు సాగేందుకు పి డి యస్ యూ రాష్ట్ర కౌన్సిల్ ను ఏర్పాటు చేస్తున్నామని ఈ సందర్భంగా విద్యార్థులను చైతన్యపరిచేందుకు రెండు రోజులపాటు రాజకీయ తరగతులు బోధించు కోవడం జరుగుతుందని వారు తెలిపారు. అదేవిధంగా భద్రాచలం కేంద్రంగా గిరిజన యూనివర్సిటీ మెడికల్ కళాశాల న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని అనేక ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని అయినా ప్రభుత్వాలు ఏమాత్రం స్పందించకుండా ఈ ప్రాంత గిరిజన విద్యార్థులను మోసం చేస్తుందని వారు అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించి గిరిజన యూనివర్సిటీ మెడికల్ శాల న్యాయ కళాశాలలను ఏర్పాటు చేసే విధంగా ఇప్పుడు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.




# మట్టి తవ్వకాలపై చర్యలు తప్పవంటున్న అధికారులు

**జూలూరుపాడు/ జనవరి 8 (ప్రజా జ్యోతి) :**

మండల కేంద్రం సమీపంలో పత్తి మార్కెట్ వద్ద గల ప్రభుత్వ స్థలంలో జెసిబి తో మట్టిని తవ్వుతున్నారు అనే సమాచారంతో జూలూరుపాడు ఎస్సై రవి తన సిబ్బందితో కలిసి వెళ్లి జెసిబి లు మరియు ట్రాక్టర్లు స్వాధీనం చేసుకొని స్టేషన్కు తరలించారు. అక్రమంగా మట్టి తరలిస్తున్న వ్యక్తులపై చర్యల నిమిత్తం జెసిబి నీ ట్రాక్టర్ ను రెవెన్యూ అధికారులకు అప్పగించారు. గత కొంతకాలంగా జూలూరుపాడు మండల కేంద్రంలో సీతారామ కాలువ ప్రక్కన పోస్తున్న మట్టిని కొంతమంది అక్రమార్కులు యదేచ్ఛగా తోడుతూ గ్రామాల్లో కొందరికి అమ్ముకుంటున్నారు. రాత్రి సమయాల్లో గుట్టుగా జెసిబిలను పెట్టి ట్రాక్టర్ల ద్వారా అర్ధరాత్రి సమయాల్లో తోలుతున్నారని కొందరు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అక్రమంగా మట్టి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవడం హర్షనీయమని కొందరు గ్రామాల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు

# వాసవి క్లబ్ అధ్యక్షునిగా నాగేశ్వరావు





**భద్రాచలం టౌన్/ జనవరి 8, (ప్రజాజ్యోతి ) :**

భద్రాచలం వాసవి క్లబ్ అధ్యక్షునిగా తోకల నాగేశ్వరావు ఎన్నికయ్యారు. స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో బుధవారం జరిగిన వాసవి క్లబ్ ఇంటర్నెషనల్ సభ్యుల సమావేశంలో వాసవి క్లబ్ 2025 కార్యవర్గంను ఈ సందర్బంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తోకల నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శిగా అద్దంకి శ్రీనివాస మూర్తి, కోశాధికారిగా గుడుమాసు వెంకట సత్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత అప్పగించునందుకు వాసవి క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ చారుగుళ్ల శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి బండారు కృష్ణయ్య, రీజినల్ చైర్మన్ మనోహర్, మాజీ అధ్యక్షులు, వాసవియన్స్ పాల్గొన్నారు.

# బొమ్మలకొలువు కార్యక్రమం అద్భుతం..

## డైరెక్టర్ సత్యనారాయణ రావు



**కొత్తగూడెం సింగరేణి/జనవరి8, (ప్రజాజ్యోతి) :**

కార్పొరేట్ మహిళా క్లబ్ సభ్యుల ప్రెసిడెంట్ హరిణి సత్యనారాయణ రావు ,వారి బృందం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించినటువంటి బొమ్మల కొలువు కార్యక్రమం అద్భుతంగా ఉందని ముఖ్య అతిథి డైరెక్టర్ ఈ అండ్ ఎం డి . సత్యనారాయణ రావు అన్నారు. అనంతరం విచ్చేసి ముగ్గుల పోటీల్లో పాల్గొని గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధానం చేశారు. ద్వాదశ జ్యోతిర్లింగాలు, గోదాదేవి కళ్యాణం, నంద గోకులం, బృందావనం, ప్రభల తీర్థము, భోగి మంటలు, గంగిరెద్దులు అంశాలపై సభ్యులు ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. గోదాదేవి కల్యాణం నృత్య రూపకం కూడా ప్రదర్శించారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో సునీత వెంకటేశ్వర రెడ్డి, కళ్యాణి శ్రీనివాస్ ఇతర ఏరియా సెక్రటరీలు మహిళా క్లబ్ సభ్యులు ఎ.రవి కుమార్ ఇతర కే సి ఓ ఎ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మితిమీరిన వేగం ప్రాణాలకే ప్రమాదం

## సి ఐ కరుణాకర్

**కొత్తగూడెం సింగరేణి/జనవరి 8, (ప్రజాజ్యోతి) :**

జాతీయ రోడ్డు భద్రత మహొత్సవాలలోభాగంగా బుధవారం కొత్తగూడెం సెంట్రల్ వర్క్ షాప్ లో పనిచేస్తున్న కార్మికులకు కొత్తగూడెం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితులలో వాహనాలు అధికంగా పెరగడంతో రోడ్డుపై ట్రాఫిక్ సమస్యల వలన ప్రయాణికుల భద్రత విషయంలో తీసు కోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు అందించారు. ప్రజలు వాహనాలు డ్రైవింగ్ చేసేటప్పుడు సంయమనం పాటించాలని, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, నిర్ధేశిత వేగాన్ని మించి మీ వాహనాలను నడపవద్దన్నారు. ఇతర వాహనాలకు ఇబ్బంది కలిగేలా వాహనాలను పార్కింగ్ చేయవద్దన్నారు. వాహనాలను ఓవర్ టేక్ చేస్తున్నప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షితంగా ప్రయాణికుల ను గమ్యస్థానాలకు చేర్చాలని, ట్రాఫిక్స్ సిగ్నల్స్ పాటించాలన్నారు. ఈ కార్యక్రమానికి. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ఎస్సై విజయ తోపాటు, సింగరేణి అధికారులు, కార్మికులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బలమైన విప్లవం కార్మిక ఉద్యమాన్ని నిర్మిద్దాం


### 18న కొత్తగూడెంలో ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయండి




**కొత్తగూడెం/జనవరి 8, (ప్రజాజ్యోతి) :**
దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్ విధానాలకు అనుగుణంగా కార్మికుల శ్రమ దోపిడీ విచ్చలవిడిగా సాగిస్తున్నాయని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 29 కార్మిక చట్టాల పునరుద్ధరణ నాలుగు లేబర్ కోడిగా ఉపసంహారణ ఉద్యోగ ఉపాధి వేతనాల పెరుగుదల కోసం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికులు సమస్యల పోరాటాలకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందని ఇందులో భాగంగా కొత్తగూడెంలో జనవరి 18 జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్ టియు) ఉపాధ్యక్షులు జే సీతారామయ్య అన్నారు. బుధవారం కొత్తగూడెంలో ఐఎఫ్ టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. దేశవ్యాప్తంగా ప్రాతినిధ్యం వహిస్తున్న రెండు విప్లవ కార్మిక సంఘాలైన ఐఎఫ్ టియులు సంయుక్త%శీ%గా చర్చలు జరుపుకొని విలీనానికి సిద్ధమైన సందర్భంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి విలీన సభను కొత్తగూడెం క్లబ్లో ఈ నెల 18 నిర్వహిస్తున్న జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జె.సీతారామయ్య మాట్లాడుతూ కొత్తగూడెంలో జరిగే రాష్ట్రస్థాయి విలీన సభను జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, ఆటో,మోటార్ కార్మికులు,భవన నిర్మాణ, హామాలి కార్మికులు, ఇతర అన్ని విభాగాల కార్మిక సోదరులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి రాసుద్దీన్, ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరావు,సహాయ కార్యదర్శి ఎన్.సంజీవ్,రామక్రిష్ణ, కొండలరావు, నరసింహ,లక్ష్మి, కళ్యాణి,దేవి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న దండోర శ్రీను

**కొత్తగూడెం కలెక్టరేట్/ జనవరి 08 (ప్రజాజ్యోతి) :**
2024 సంవత్సరానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును పాల్వంచకు చెందిన కెటిపిఎస్ ఉద్యోగి దండోర శ్రీను అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం పాల్వంచలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమి 8వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫిరెన్స్లో సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నట్లుగా తెలిపారు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును ప్రకటించనున్నట్లు దండోర శ్రీను తెలిపారు. ఇందులో భాగంగా తాను చేసిన సంఘకార్యక్రమానికి గుర్తించి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును తనను ఎంపిక చేసిన రాధాకృష్ణకు కృత్ఞతలు తెలిపారు. ఈ కాన్ఫిరెన్స్లో తెలంగాణాలోని 31 జాల్లాల నుండి 300మంది డెలిగేట్స్ పాల్గొన్నారని తెలిపారు. అవార్డు ప్రధానోత్సవంలో బిఎస్ఎ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్, కమిటీ సభ్యులు చింతూరు మల్లయ్య, తదితరులు పాల్గొన్నారని తెలిపారు. అవార్డు ఎంపిక పట్ల దండోర శ్రీనును పాల్వంచ పట్టణంలోని వివిధ కుల సంఘాల నాయకులు కాల్వ భాస్కరరావు, కొత్తపల్లి సోమయ్య, కాల్వ ప్రకాష్ రావు, కొత్తపల్లి శ్రీను, గొడ్ల మోహన్రావు, దాసరి యాకయ్య, మంజూర్ అలీ, దేవీలాలా నాయక్, భాషా, గుర్రం వెంకటరత్నం, ఎం రాజేందర్, పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా సన్మానించారు.



# కాలేజీ మీద గిరిజన సంఘాలు కన్నెర్ర

### యాజమాన్యాల దుశ్చర్యలపై ఉక్కుపాదం మోపాలి
### ఇంటర్ కాలేజీలో ఆత్మహత్యలపై పిర్యాదు
### సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడ్య ప్రసాద్ నాయక్



**లక్ష్మీ దేవిపల్లి/ జనవరి 8, (ప్రజాజ్యోతి) :**
ఇంటర్ కాలేజీల్లో కళాశాల యాజమాన్యాలు చేస్తున్న ఒత్తిడికి విద్యార్థుల ఆత్మహత్యల పరంపరపై స్పందించండి అంటూ సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరి లావుడ్య ప్రసాద్ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా రేయింబవళ్ళు ర్యాంకుల పేరుతో విద్యార్థులను మానసికంగా హింసకు గురిచేసి చావుకు కారణమతున్నారని ఆయన వేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి కేంద్రంగా ఉన్న జూనియర్ కళాశాలలో విద్యార్థి ఆత్మహత్య తీవ్రమైన మనోవేదనకు గురిచేసిందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఆత్మహత్యలకు ఇన్స్. పెక్టింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం వలన జరుగుతున్నాయని, ఎంతో మంది విద్యార్థులు పలు కళాశాలలలో ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఉన్నాయని, అలాంటి సంఘటనలు బయటికి రాకుండా సంబంధిత అధికారులు యాజమాన్యాలకు సహకరించడంపై జిల్లా కలెక్టర్ గా స్పందించాలని సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరి లావుడ్య ప్రసాద్ నాయక్ పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ భావి-భారత పౌరుల ఆత్మహత్యలను కట్టడి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కొత్తగా జూనియర్ కళాశాలలకు అనుమతులు ఇవ్వకుండా పాఠశాల స్థాయిలోనే 10o2 విద్యను తీసుకురావాలని, సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ లావుడ్య ప్రసాద్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి బోడ శ్రీను నాయక్, రాష్ట్ర కోశాధికారి తేజావత్ రవికుమార్ నాయక్, జిల్లా నాయకులు ధరావత్ నాగరాజు నాయక్, లక్ష్మణ్ నాయక్, మంగ్యా నాయక్ , కుమార్ లు పాల్గొన్నారు.

# సామ్యూల్ సుధాకర్ ని సన్మానించిన రజాక్



**కొత్తగూడెం సింగరేణి/జనవరి8, (ప్రజాజ్యోతి) :**
సింగరేణి సంస్థలో వెల్ఫేర్ ఆఫీసర్ గా ఉద్యోగాన్ని ప్రారంభించి, జి.ఎం, వెల్ఫేర్ గా కార్పొరేట్ నందు పనిచేసే కొన్ని అనివార్య కారణాలవల్ల ఉద్యోగానికి రాజీనామా చేసినటువంటి సామ్యూల్ సుధాకర్ ని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో బుధవారం బంగ్లాస్ లోని వారి ఇంటి వద్ద సన్మానించారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా లో పని చేసినప్పుడు సామ్యూల్ సుధాకర్ పబ్లిక్ హియర్ రింగ్స్ సక్రమంగా నడవడానికి వారు ఎంతో దోహదపడ్డారని అన్నారు. కరోనా టైంలో అన్ని రకాల సదుపాయ ఏర్పాట్లు చేసేటట్లు చూడడంలో ముఖ్యపాత్ర వహించారు ముఖ్యంగా రుద్రంపూర్ , సత్తుపల్లి కి సంబంధించి మెడికల్ ల్యాబ్ ఏర్పాటు చేయుటలో విశేషమైన కృషి చేశారని తెలిపారు. వారి ఆరోగ్యం మంచిగా ఉండాలని రజాక్ ఆకాంక్షిస్తూ, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కూడా సామ్యూల్ సుధాకర్ ఆయురారోగ్యాలు ఉండాలని దేవుని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, ట్రెజరర్ బీముడు, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, ఎం.డి సత్తార్ పాష, ఈ మోహన్ రెడ్డి, శనిగరపు కుమార్, డి శంకర్ బాబు, సాగర్, ఐఎన్టియుసి నాయకులు బోరింగ్ శంకర్, కలవల శ్రీనివాస్, హనూక్ రాజ్, సీతారామరాజు, యాకుబుద్దీన్, జయరాజ్, వెంకటస్వామి, మిత్రులు, శ్రేయోభిలాషులు, ఐఎన్టియుసి నాయకులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భవిష్యత్తు యువజన కాంగ్రెస్ నాయకులదే

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
### కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య
### యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ కు అభినందనలు తెలిపిన నేతలు



**చుంచుపల్లి/జనవరి8, (ప్రజాజ్యోతి) :**
గడిచిన పదేళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ నాయకులు వెన్నెముకగా ఉండాలని భవిష్యత్తు యువజన కాంగ్రెస్ నాయకులదేనని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు. బుధవారం ఎమ్మెల్యే పాయం, నాయకులు బ్రహ్మయ్య ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 12 వ తేదీన పెద్దమ్మ తల్లి గుడి నుండి కొత్తగూడెం విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ వరకు చెప్పట్టనున్న విజయోత్సవ ర్యాలీలో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ తో పాటుగా గెలుపొందిన నాయకులను వారు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు యువజన కాంగ్రెస్ నాయకులు బృందాలుగా ఏర్పడాలని కలసికట్టుగా ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఏలాంటి కేసులకు భయపడకుండా పార్టీకి అండగా నిలిచిన వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. ఇందులో భాగంగా యువజన కాంగ్రెస్ ఉన్నటువంటి పలువురు నాయకులను వారి పనితీరుతో పాటు టిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక వడిదోడుకులకు గురై కేసులు నమోదు చేయబడిన వారిని అభినందించి తమ మద్దతు ఎప్పటికీ ఉంటుందని భరోసా కల్పించారు. త్వరలో యువజన కాంగ్రెస్ నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్తు కార్యాచరణను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం చీకటి కార్తీక్ వెంట గులాం మతిన్, కుంచం వెంకటేష్, తాటి పవన్, రామూర్తి, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## శ్రీ రాగా స్కూల్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే కూనంనేని

**కొత్తగూడెం/జనవరి8, (ప్రజాజ్యోతి) :**

ఇటీవల కాలంలో కొత్తగూడెం క్లబ్ లో డాక్టర్ రమేష్ బాబు ఆధ్వర్యం లో నిర్వహించిన రాష్ట్రస్థాయి బాలత్సవ్ చిల్డ్రన్ కల్చరల్ సొసైటీ వారి "కథా కవితా కార్యశాల" పోటీల్లో శ్రీ రాగా విద్యార్థులు ప్రథమ బహుమతి గెలుపొందారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం మెమొన్టో లు సర్టిఫికేట్ లను ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీసు లో ఎమ్మెల్యే కూనంనేని చేతులమీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ వినయ్ కుమార్, రిషిత్ రాణా అనే విద్యార్థులు ఎంఎల్ఏ గురించి చెప్పిన కవితని విని సంతోషిస్తూ పిల్లలతో కొంత సేపు సరదాగా గడిపారు. ఈ కార్యక్రమం లో సాబీర్ పాషా , స్కూల్ యాజమాన్యం , శ్రీ రాగా స్కూల్ విద్యార్థులు వినయ్ కుమార్ , రక్షిత , రిషిత్ రాణా , హేమంత్ నాయక్ , కార్తీక్ , రెశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం

**ఇల్లెందు/జనవరి 8, (ప్రజాజ్యోతి) :**

ప్రజలు క్షయ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యం చేస్తే అపాయం తప్పదని రొంపేడు ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిని డా. కవిత అన్నారు. భారతదేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంలో నిర్వహిస్తున్న 100 రోజుల ముమ్మర కృషి కార్యక్రమం నిక్షయ్ షివిర్ లో భాగంగా బుధవారం మండలంలోని రొంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 24 ఫిట్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డా. కవిత ఆధ్వర్యంలో 24 ఫిట్ పరిధిలోని పరిసర ప్రజలకు క్షయ వ్యాధి పై అవగాహన, అనుమానితుల గుర్తింపు, శాంపిల్ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన క్షయ వ్యాధి తీవ్రంగా ఉన్న 347 జిల్లాల్లో తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది జిల్లాలు ఉన్నాయని, అందులో మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒకటి అని కావున క్షయ వ్యాధిపై సమాజంలోని ప్రతి ఒక్కరూ చర్చించుకుని అవగాహన పెంచుకొని దానిని పూర్తిగా నిర్మూలించడంలో సహకరించాలని కోరారు. లేనియెడల క్షయ వ్యాధి బారిన పడి మరణం పొందిన జాబితాలో మనతోపాటు మన కుటుంబ సభ్యులు కూడా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. వ్యాధి లక్షణాలు అయినా 15 రోజులకు మించి దగ్గు, జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం, ఆయాసం, అలసట, తేమడలో రక్తం పడటం, మెడ చుట్టూ, సంకలో, గజ్జలో గడ్డలు వంటి ప్రధాన లక్షణాలు అన్నారు. గతంలో క్షయ వ్యాధికి మందులు వాడిన వారు, వారి కుటుంబ సభ్యులు దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుతున్న వారు, 60 సంవత్సరాలు పైబడిన వారు ఈ వందరోజుల నిక్షయ్ షివిర్ కార్యక్రమంలో పాల్గొని ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. నిర్ధారణ జరిగితే



ప్రభుత్వం ఇచ్చే నాణ్యమైన మందులతో వ్యాధిని తగ్గించుకొని తద్వారా మరణాన్ని నివారించుకోవడంతో పాటు కుటుంబ సభ్యులు, సమాజంలోని ఇతరులకు క్షయ వ్యాధి వ్యాప్తిని నివారించవచ్చని పేర్కొన్నారు. తద్వారా ఈ వ్యాప్తిని భారత సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించడం సాధ్యపడుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధికి మందులు వాడే ప్రతి వ్యాధిగ్రస్తుడికి వ్యాధి తగ్గేవరకు నిరంతర సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు పోషకాహార నిమిత్తం మందులు వాడే కాలానికి ప్రతి నెల రూ. 1000 ఎకౌంట్ లో వేయడం జరుగుతుందన్నారు. లక్షణాలు ఉన్నవారి వద్ద నుంచి 15 సాంపిల్స్ కలెక్ట్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రవి, హెచ్ఇఓ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరణ



**ఇల్లందు/జనవరి 8, (ప్రజాజ్యోతి) :**

సింగరేణి సంస్థ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం జిఎం కార్యాలయంలో జిఎం వీసం కృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణియులందరికీ ప్రేరణ కలిగేలా సంస్థ సాధిస్తున్న బహుముఖ ప్రగతికి సంక్షేమానికి సామాజిక సేవకు ప్రతీకగా ఈ నూతన క్యాలెండర్ రూపొందించబడిందన్నారు. ఈ క్యాలెండర్ ప్రతి ఒక ఉద్యోగిలో నూతన ఆనందాన్ని నింపుతుందని, ఇదే ఉత్సాహంతో ఈ ఏడాది ఏరియాకు కేటాయించిన బొగ్గు లక్ష్యాలను రక్షణతో సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటూ జిఎం బొల్లం వెంకటేశ్వర్లు, ఏజిఎం (ఐఇడి) యం. గిరిధరరావు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, డిజిఎం (పర్సనల్) జీవి. మోహన్ రావు, డిజిఎం (సివిల్) రవి కుమార్, డిజిఎం (సర్వే) రాంమూర్తి, సెక్యూరిటి అధికారి అంజిరెడ్డి, ఫైనాన్స్ అధికారి మధుబాబు, అధికారులు దిలీప్ కుమార్, సాయి స్వరూప్, గుర్తింపు సంఘ పిట్ కార్యదర్శి లచ్చిరాం, ప్రాతినిధ్య సంఘ పిట్ కార్యదర్శి జి. యాదగిరి ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**ఇల్లందు/జనవరి 8, (ప్రజాజ్యోతి) :**

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో జెకె సివిల్ విభాగం వద్ద ఈనెల 9న జిఎం కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు సంభందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జిఓ నెంబర్ 22 ప్రకారం వేతనాలను పెంచాలని, ఈఎస్ఐ అమలు చేయాలని, సంక్రాంతి పండుగ నేపథ్యంలో తక్షణమే వేతనాలు చెల్లించాలని కోరారు. జిఎం కార్యాలయం వద్ద సమస్యలపై జరుగు ధర్నాలలో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. సింగరేణి యాజమాన్యం 2022లో నిరవధిక సమ్మె సందర్భంగా చేసుకున్న ఒప్పందంలోని పెండింగ్ అంశాలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత 6 నెలల నుండి ఈఎస్ఐకు చెల్లించవలసిన డబ్బులను తక్షణమే మా చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ కార్డులను ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులందరికీ సిఎంపిఎఫ్ పాస్ పుస్తకాలు ఇవ్వాలని, సంక్రాంతి పండగ సమీపిస్తున్న నేపథ్యంలో తక్షణమే వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పని ఆధారంగా స్కిల్డ్, సెమిస్కిల్డ్, హైలీ స్కిల్డ్ వేతనాలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యం. శ్రీనివాస్, పందు, లక్ష్మణ్, రాజలింగం, భావ్ సింగ్, తరుణ్, సురేష్, జగన్, ప్రణయ్, గంగా, జమున, లీలావతి, కనకతార, ఎల్లమ్మ, సైదా తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన మాజీ వైస్ ఎంపీపీ



**ఇల్లందు, జనవరి 8, ప్రజాజ్యోతి:**

మండలంలోని రాఘవేంద్ర గూడెం పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు వీసం శేఖర్ ప్రణీత ఓణీల కార్యక్రమానికి బుధవారం మాజీ వైస్ ఎంపీపీ మండల రాము హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు పూనెం సురేందర్, పాయం కృష్ణ ప్రసాద్, బియ్యాని సుధాకర్, మాజీ సర్పంచ్ కున్సోత్ రాము, నాయకుడు బుర్ర రామారావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

## – బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

**టేకులపల్లి/జనవరి 08, (ప్రజాజ్యోతి) :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలో పలు చోట్ల ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీని 36 గ్రామపంచాయతీల అభ్యర్థులను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తానని వారు అన్నారు. ఇందులో భాగంగా మొదటిరోజు తొమ్మిదవ మేల్ , రోళ్లపాడు, బేతంపూడి , గోలియా తండ పంచాయతీలను మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తిరిగి గ్రామాల్లోని పార్టీ కార్యకర్తలను కలిసి వారితో పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతంపూడి సొసైటీ చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా



నాయకులు లక్కినేని సురేందర్, మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బోడ బాలు , శివకృష్ణ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పాదయాత్రగా రాములోరి పాదాల చెంతకు



**ఇల్లెందు/జనవరి 8, (ప్రజాజ్యోతి) :**

సంగారెడ్డి జిల్లా కూంగ్జి మండలం దేగుల్ వాడి గ్రామానికి చెందిన 11 మంది భక్తులు భద్రాచలానికి పాదయాత్రగా బయలుదేరారు. గత మూడు సంవత్సరాలుగా 500 కిలోమీటర్ల భద్రాచలానికి పాదయాత్రగా వస్తున్నామని బుధవారం సాయంత్రానికి భద్రాచలానికి చేరుకుంటామని రామ భక్తులు పేర్కొన్నారు. పాదయాత్రలో భాగంగా ప్రతిరోజు 45 కిలోమీటర్లు నడుస్తున్నామని, సమాజ హితమే లక్ష్యంగా రాములోరి దర్శనానికి పాదయాత్రగా వస్తున్నామని భక్తులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఇల్లెందుకు చేరుకున్న భక్తులను ఇల్లందు ప్రజలు సాదరంగా ఆహ్వానించారు.

# అపార్ కార్డు తప్పనిసరిగా జనరేట్ చేయాలి



**ఇల్లందు/జనవరి 8, (ప్రజాజ్యోతి) :**

అపార్ కార్డు తప్పనిసరిగా ప్రతీ విద్యార్థికి జనరేట్ చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర చారి సూచించారు. బుధవారం మండలంలోని అన్ని మేనేజ్మెంట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సుభాష్ నగర్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాధికారి ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు ప్రతీ విద్యార్థికి అపార్ కార్డు జనరేట్ చేయాలని, ఏమైనా టెక్నికల్ సమస్యలు ఉంటే వెంటనే మండలంలో ఉన్న స్ట్రాంగ్ టీచర్ లను, ఎంఐఎస్ లను సంప్రదించి నివృత్తి చేసుకోవాలన్నారు. జిల్లా అపార్ లో ప్రైవేట్ పాఠశాలలు, వెల్ఫేర్ పాఠశాలలు వెనుకబడి ఉన్నాయని, వెంటనే వారు అపార్ మొదలు పెట్టి రాబోయే 3 రోజుల్లో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి స్వామి, మండల ప్రధానోపాధ్యాయులు, మండల స్ట్రాంగ్ టీచర్లు, యంఐఎస్, సిసిఓ, సిఆర్పి లు పాల్గొన్నారు.



# మృతురాలికి నివాళులర్పించిన కోరం సురేందర్

**టేకులపల్లి/జనవరి 08, (ప్రజాజ్యోతి) :**



మండల పరిధి మద్రాస్ తండా గ్రామానికి చెందిన పపావత్ రాందాస్ తల్లి పపావత్ కౌసల్య మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్ బుధవారం వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట కోయగూడెం మాజీ సర్పంచ్ కోరం ఉమా, మండల నాయకులు చందర్ సింగ్, కోటి, సుదీప్ పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన బట్టా విజయ్ గాంధీ



**ఆళ్ళపల్లి/జనవరి8, (ప్రజాజ్యోతి) :**
ఆళ్ళపల్లి , గుండాల. టేకులపల్లి మండలాల క్రీడాకారులు, యువత సమన్వయంతో ఆళ్లపల్లి కేంద్రంగా స్థానిక మండల అధికారులు నాయకుల తోడ్పాటుతో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్'కు కమిటీ ఆహ్వానముమేరకు ముఖ్యఅతిథిగా హాజరై, టోర్నీని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు. మాజీ జడ్పీటీసీ సభ్యులు బట్టా విజయ్ గాంధీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి శకుంతల. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రతీష్. మెడికల్ సూపర్'వైజర్ సులోచన, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాయం రామనరసయ్య. యస్సి సెల్ నులకతాటి శ్రీను,మాజీ ఉపసర్పంచ్ బుర్ర వెంకన్న, కరికపల్లి సుధాకర్, చిరంజీవి మర్కోడు గ్రామ కమిటీ, సిరినోముల శ్రీనివాస్, బొబ్బిలి రామమరసయ్య, తోట రాజేష్, ముత్తులింగం, వెంకట్ ఆనంతోగు, కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు నరసింహారావు, క్రీడాకారులు, మీడియామిత్రులు, స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు..

## వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**టేకులపల్లి/జనవరి 08, (ప్రజాజ్యోతి) :**
మానసిక స్థితి సరిగ్గా లేక వ్యక్తి ఆత్మహత్యయత్నం చేసుకున్నాడు. ఈ సంఘటన మండలంలోని రోళ్లపాడు లో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చీమల రాంస్వామి (45) గత కొన్ని రోజులుగా మానసిక స్థితి సరిగ్గా లేకుండా ఉంది, అతని నీ ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స చేయించుకుని వచ్చారు. బుధవారం ఉదయం భోజనం చేసి మందులు వేసుకున్న తర్వాత ఒంటరిగా ఉన్న



అతను ఏం చేయాలో తోచక బ్లేడుతో గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నంనికి ప్రయత్నించాడు. గొంతు తెగి రక్తస్రావం జరగడం వల్ల అది గమనించిన ఇంటి చుట్టుపక్కల వారు , వారి బంధువులకు సమాచారాన్ని అందించారు . అతనిని వెంటనే హుటా హుటిన చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుత పరిస్థితి నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు సమాచారం అందించారు.

## భాదితురాలకు పదవ తరగతి సర్టిఫికెట్లు అప్పగింత



**టేకులపల్లి/ జనవరి 08, ( ప్రజాజ్యోతి) :**
పోగొట్టుకున్న పదవ తరగతి సర్టిఫికెట్లను మండల విద్యాధికారి అజ్మీర జగన్ బాధితురాలకు బుధవారం అప్పగించారు. ఎంఈఓ తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండలం ముత్యాలంపాడు కు చెందిన బానోత్ బద్రమ్మ కొన్ని రోజుల క్రితం పదవ తరగతి సర్టిఫికెట్లను కొత్తగూడెం క్రాస్ రోడ్ వద్ద పోగొట్టుకోవడం జరిగినది. వాటిని గుండాలకు సంబంధించిన వారికి దొరకడంతో మండల విద్యాధికారికి దొరికిన విషయం తెలిపి పదవ తరగతి సర్టిఫికెట్లను ఎంఈఓ కు అందజేశారు. ఆ సర్టిఫికెట్లను వివరాలు తెలుసుకుని బాధితురాలు అయినా బానోత్ బద్రమ్మకు అప్పగించారు. బానోత్ బద్రమ్మ మండల విద్యాధికారికి కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సిబ్బంది భాస్కర్ పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా కు అంతరాయం...

**దమ్మపేట/ జనవరి08(ప్రజాజ్యోతి):**
132/33కేవీ అశ్వారావుపేట విద్యుత్ సబ్ స్టేషన్ నందు మరమ్మత్తులు ల కారణంగా గురువారం జనవరి 9వతేదీన దమ్మపేట మండలంలో విద్యుత్ సరఫరా కు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు. ఈ క్రమంలో ఉదయం 9:30 నుంచి 11:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడం జరుగుతుందని, కావున మండల పరిధిలోని విద్యుత్ వినియోగదారులందరు ఈ అంతరాయానికి సహకరించగలరని కోరారు

# టి పి టి ఎఫ్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆళ్ళపల్లి/ జనవరి8 (ప్రజాజ్యోతి) :**
తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫేడర్ షన్ (టి పి టి ఎఫ్ )డైరీ,క్యాలెండర్ ను బుధవారం ఆశ్రమ ప్రాథమిక పాఠశాల అనంతోగులో మండల విద్యా శాఖాధికారి కొమరం శాంతారావు టి పి టి ఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేసి విద్యా ప్రమాణాలను పెంపొందించుటకు కృషి చేయాలన్నారు . దేశ భవిష్యత్ రూపు దిద్దేది తరగతి గది అన్నారు. విద్యార్థుల చదువుల విషయంలో ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు కీలక పాత్ర పోషించాలన్నారు. ఒక వైపు రాజ్యాంగం కల్పించిన హక్కులు, అవకాశాలు పొందలేక మరో వైపు వివిధ ప్రభావాలకారణం చెడు అలవాట్ల నుండి బయట పడలేక విద్యార్థి దశ ఇబ్బంది పడుతుంది. ఇన్ని రకాలుగా కుటుంబం నుండి సమాజం నుండి అందించ బడుతున్న హానికర ప్రభావాలను సరిదిద్ది పిల్లల్ని భవిష్యత్ కోసం సిద్ధపరచాలంటే అది పాఠశాలల ద్వారానే సాధ్యం మన్నారు. అనంతరం టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ. రాంబాబు మాట్లాడుతూ సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐ టి డి ఏ )భద్రాచలం పరిధిలో గల ప్రభుత్వగిరిజన ప్రాథమిక పాఠశాలలకు స్కావెంజర్స్ ను నియమించాలని తెలిపారు. వివిధ రకాల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని, సిపియస్ విధానం రద్దు చేసి ఓపియస్ విధానం అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించటం తో పాటు పేద విద్యార్థులు చదివే ప్రభుత్వపాఠశాలల ను పరిరక్షించెందుకు ఉపాధ్యాయులు కృషి



చేయాలని కోరారు. ఇటీవల సమగ్ర ఇంటింటి సర్వేలో పాల్గొన్నసూపర్ వైజర్లకు, ఎన్యుమరేటర్లకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రెమ్యూనరేషన్ చెల్లించాలని, సర్వే విధులు నిర్వహించిన వారందరికీ హాజరు ధ్రువపత్రాలు జారి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమము లో టి పి టి ఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు బానోత్ భోజ్య, ఈసం, ముత్తయ్య, బిక్షమ్మయ్య, లాలయ్య, రామయ్య, రామకృష్ణ,రవి, లక్ష్మినారాయణ, సంపత్, రజా, భద్రు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత అందరి బాధ్యత

### నిర్లక్ష్యం, అతివేగం వల్లే ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు - ఎస్ ఐ యయాతి రాజు

**అశ్వారావుపేట, జనవరి 08, ప్రజాజ్యోతి:**
రహదారి భద్రత అందరూ బాధ్యతగా స్వీకరిస్తే ప్రమాదాలు అరికట్టవచ్చని, నిర్లక్ష్యం, అతివేగం వల్లే ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని అశ్వారావుపేట ఎస్ ఐ యయాతి రాజు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా బుధవారం పట్టణంలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు బాధ్యతగా పాటించడం వలన ప్రమాదాల బారిన పడకుండా ఉంటామన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలను నడపడం వలన మనతో పాటు మన కుటుంబాలను కూడా ఆపదలో నెట్టిన వారమవుతామన్నారు. సురక్షితంగా వాహనాలను నడుపుతూ మనతోపాటు




మన కుటుంబాలను కూడా ఆనందంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరం బాధ్యతగా నడుచుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

**బూర్గంపహాడ్, జనవరి 8 (ప్రజా జ్యోతి):**

ఆర్టీసీ బస్సు ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న సంఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన మండల పరిధిలోని కృష్ణసాగర్ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కొత్తగూడెంలోని కూలీ లైన్ ప్రాంతానికి చెందిన హరిప్రసాద్ (43) సారపాక ఐటీసీలో కాంట్రాక్టు కార్మికునిగా, గ్రామీణ వైద్యునిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు.
కొంతకాలంగా కుటుంబంతో పాటు సందెళ్ల రామాపురంలో నివాసం ఉంటున్నాడు. ద్విచక్రవాహనంపై డ్యూటీకి వెళుతున్న క్రమంలో అడ్డరోడ్డు వద్ద భద్రాచలం నుంచి మణుగూరు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో హరిప్రసాద్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య స్నేహ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**వుడ్యార్డులో ట్రాక్టర్ డ్రైవర్ మృతి..**
మండల పరిధిలోని సారపాక ఐటీసీ వుడ్యార్డులో పనిచేస్తున్న కోణాల తంబి జసఫ్ (28) స్లిప్రిటింగ్ మిషన్ కలిగిన ట్రాక్టర్ను డ్రైవింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు డ్రైవింగ్ సీటులో నుంచి జారి కిందపడ్డాడు. కిందపడటంతో తలవెనుక బలమైన గాయమై రక్తం పోవడంతో హుటాహుటీన ఐటీసీ అంబులెన్స్లో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. మృతుని సోదరుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



**లారీ ఢీకొని ఇద్దరికి గాయాలు....**
ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొనగా ఇద్దరికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని సారపాకలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాల్వంచ మండలం రేగులగూడెం గ్రామానికి చెందిన ప్రవీణ్ తన తల్లితో కలిసి ద్విచక్రవాహనంపై భద్రాచలం వెళుతుండగా సారపాక సంత సమీపంలో వాహనాన్ని లారీ ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడటంతో వీరిని చికిత్స నిమిత్తం భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. బాధిత బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జూదం జీవితాన్ని నాశనం చేస్తుంది

### కోడి పందాలు పేకాట వంటి వాటి జోలికి పోవద్దు..
### ఎస్ ఐ కిన్నెర రాజశేఖర్

**ములకలపల్లి, జనవరి 08, ప్రజాజ్యోతి:**
జూదం కుటుంబాలను నాశనం చేస్తుందని కోడిపందాలు పేకాట వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని ములకలపల్లి ఎస్ఐ కిన్నెర రాజశేఖర్ అన్నారు. కోడి పందాలు , పేకాట రాయుళ్ళ ను ములకలపల్లి పోలీసులు బుధవారం బైండవర్ చేశారు. ఈ మధ్యకాలంలో పేకాట కోడిపందాలపై విస్తృతంగా దాడులు చేసి వారిపై కేసు నమోదు చేసినటువంటి విషయం తెలిసిందే. బుధవారం ఎస్ఐ రాజశేఖర్ సుమారు 40 మంది కోడిపందాలు, పేకాట రాయుళ్లను పోలీస్ స్టేషన్ పిలిపించి తహసీల్దార్ మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ గుడ్ల పుల్లారావు ముందు ప్రవేశపెట్టి బైండోవర్ చేసి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడి పందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్గొన్న ఎటువంటి తారతమ్యం లేకుండా వారిపై కేసు నమోదు చేసి వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. కార్యక్రమంలో ములకలపల్లి పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

